MRR 69 TV


అవినీతిపై అక్షర సమరం

# మన అంకుశం

సంచలన సాయంకాలం దినపత్రిక




ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 5 | సంచిక : 252 | బుధవారం 2 జూలై 2025 | పేజీలు : 4 | వెల : 3/-





# జగన్ రాష్ట్రాన్ని సర్వనాశనం చేశాడు

విధ్వంసాన్ని తలచుకుంటేనే భయం వేస్తోంది

కూటమి ప్రభుత్వంలో ప్రగతి పథంలో ఏపీ

అభివృద్ధి, నైపుణ్య శిక్షణ కోసం పలు కంపెనీలతో ఒప్పందం

సీఎం చంద్రబాబు నాయుడు

**(అంకుశం, కుప్పం, జూలై 2):**

జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న ఐదేళ్ల కాలంలో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశాడని ముఖ్యమంత్రి ఎన్.చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. ఆయన బుధవారం కుప్పం నియోజకవర్గంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన అభివృద్ధి, నైపుణ్య శిక్షణకు సంబంధించి నాలుగు కంపెనీలతో రూ.1617 కోట్ల విలువైన ఒప్పందాలు చేసుకున్నారు. హిందాల్కో జనసేవా ట్రస్ట్ భాగస్వామ్యంతో కుప్పంలోని యువతకు నైపుణ్యాభివద్ధి కేంద్రం ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. మూడేళ్లలో వెయ్యి మంది యువతకు నైపుణ్యాభివద్ధి శిక్షణ ఇవ్వనున్న హిందాల్కో. 750 కుటుంబాలకు ఉపాధి కల్పించనున్న జనసేవా ట్రస్ట్. 50 మంది బంగారు కుటుంబాలను - మిగతా2లో



## కొత్త చెరువుకు 10న సీఎం చంద్రబాబు రాక

రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా పర్యటనను విజయవంతం చేయండి

జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్




**అంకుశం ప్రతినిధిపుట్టపర్తి, జూలై 02 :**

శ్రీ సత్య సాయి జిల్లాలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ నెల 10న కొత్తచెరువు లో పర్యటించే అవకాశం ఉంది. అయితే ఇంకా అధికారికంగా మినిట్ టు మినిట్ అందాల్సి ఉంది. ఈ సందర్భంగా అధికారులందరు సమన్వయంతో పనిచేసి ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలని.. జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ అధికారులను ఆదేశించారు. బుధవారం - మిగతా2లో

## అండగా ఉంటాం

సింగయ్య, జయవర్ధన్ కుటుంబాలకు వైఎస్ జగన్ భరోసా

పార్టీ అన్ని విధాల అండగా ఉంటుందని, ఆదుకుంటాం



**అంకుశం ప్రత్యేక ప్రతినిధి తాడేపల్లి**

తన రెంటపాళ్ల పర్యటనలో మృతి చెందిన చీలి సింగయ్య, పాపసాని వెంకట జయవర్ధన్ రెడ్డి కుటుంబ సభ్యులను వైఎస్సార్ సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని కలిశారు. బుధవారం తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయానికి ఆ రెండు కుటుంబాలను రప్పించుకున్న ఆయన.. పార్టీ తరఫున అండగా నిలుస్తామని భరోసా ఇచ్చారు. తొలుత చీలి సింగయ్య భార్య లూర్ధు మేరి, పిల్లలు, ఇతర కుటుంబ సభ్యులు జగన్‌ను కలిశారు. ఇప్ప టికే ఆ కుటుంబానికి వైఎస్సార్‌సీపీ అండగా నిలిచింది. రూ.10 లక్షల ఆర్థిక సాయం కూడా అందజేసింది. ఈ తరుణంలో సింగ య్య కుటుంబ సభ్యులను ఓదార్చిన వైఎస్ జగన్.. పార్టీ అన్ని విధాల అండగా ఉంటుందని, ఆదుకుంటామని -

మిగతా3లో

## ఇంతకాలం ఏపీలో పని చేయడం అదృష్టంగా భావిస్తున్నా

– ఐపీఎస్ అధికారి సిద్ధార్థ్ కౌశల్

**(అంకుశం, అమరావతి, జూలై 2):**



ఉద్యోగానికి తాను స్వచ్ఛందంగానే రాజీనామా చేశానని ఐపీఎస్ అధికారి సిద్ధార్థ్ కౌశల్ వెల్లడించారు. కూటమి ప్రభుత్వంలో ఒత్తిడికి తట్టుకోలేక రాజీ చేసినట్లు ఒక పత్రికలో వార్త ప్రచురితమైన విషయం తెలిసిందే. అందుకు ఆయన వివరణ ఇస్తూ వ్యక్తిగత కారణాలతో పాటు కుటుంబ సభ్యుల అభిప్రాయాన్ని పరిగణలోకి తీసుకొని, దీర్ఘకాలిక లక్ష్యాలకు అనుగుణంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు బుధవారం ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. తన రాజీనామా సంబంధించి నిరాధార ఆరోపణలు రావడంతో స్పందించినట్లు ఆయన వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్‌లో తన సేవా కాలాన్ని అత్యంత సంతృప్తికరమైన ప్రయాణంగా పేర్కొంటూ%ొ% ఈ రాష్ట్రాన్ని సొంత ఊరిగా భావించానని, ఇక్కడి ప్రజలపై తనకున్న ప్రేమ ఎప్పటికీ గుర్తుండిపోతుందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి, సీనియర్లకు, సహచరులకు, జూనియర్లకు, తనకు సేవ చేసే అవకాశం ఇచ్చిన ప్రతి పౌరుడికి కృతజ్ఞతలు తెలిపారు. తమ మద్దతుతోనే తాను ఈ స్థితికి చేరినట్టు పేర్కొన్నారు. ముందుకు సాగుతున్న తాను, సమాజానికి కొత్త రీతుల్లో సేవ చేయాలని, కృతజ్ఞత, స్పష్టత, దృఢ సంకల్పంతో ముందుకు వెళ్లాలని తన సంకల్పాన్ని తెలియజేశారు.



# శృంగార వల్లభ స్వామిని దర్శించుకున్న సానా సతీష్ బాబు

ఎమ్మెల్యే చిన్న రాజప్ప సానా సతీష్ బాబుని ఆశీర్వదించిన వేద పండితులు

**అంకుశం న్యూస్ రాజమండ్రి జూలై 2**

తూర్పుగోదావరి జిల్లా పెద్దాపురం నియోజకవర్గ చదలాడ తిరుపతి గ్రామంలో గల పుణ్యక్షేత్రమైన శ్రీదేవి భూదేవి సమేత శృంగార వల్లభ స్వామి ని రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు దర్శించుకున్నారు స్థానిక శాసనసభ్యులు చిన్న రాజప్ప తో కలిసి సానా సతీష్ బాబు స్వామి వారిని దర్శించుకున్నారు దేవస్థానానికి చేరుకున్న ఎంపీ సతీష్ బాబుకు ఎమ్మెల్యే చిన్న రాజప్ప తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తిరుపతి గ్రామ సర్పంచ్ కృష్ణమూర్తి ఘన స్వాగతం పలికారు దేవస్థానం కార్యనిర్వాహణ కార్యదర్శి వడ్డీ శ్రీనివాసరావు పూర్ణకుంభంతో సానా సతీష్ బాబుని స్వాగతం పలికారు స్వామి వారి దర్శనం అనంతరం సానా సతీష్ బాబు ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్పలకు స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు అనంతరం ఆలయ అర్చకులు వేద పండితులు ఆశీర్వాదాలు అందించారు ఈ కార్యక్రమంలో తోట నవీన్ శ్రీనివాస్ కోటి పెద్ద ఎత్తున తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



# 'బాబు అనుకూల మీడియానే జగన్ బలం చూసింది.. ఒప్పుకుంది'



**గుంటూరు:** వైఎస్సార్‌సీపీ జెండా మోసిన వారికి, పార్టీ కోసం పనిచేసిన వారికి తప్పకుండా ప్రాధాన్యం ఉంటుందని హామీ ఇచ్చారు ఎంపీ వైవీ సుబ్బారెడ్డి. ఇదే సమయంలో చంద్రబాబు మోసాలను ప్రజల్లో ఎండగట్టాల్సిన బాధ్యత వైఎస్సార్‌సీపీ కార్యకర్తలపై ఉందన్నారు. పెన్షన్లు పెంచామని చంద్రబాబు చెప్పుకుంటున్నారు. దీనిపై ప్రజలే సమాధానం చెబుతారు అని కామెంట్స్ చేశారు. ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల రీజనల్ కో ఆర్డినేటర్, ఎంపీ వైవీ సుబ్బారెడ్డి అధ్యక్షతన వైఎస్సార్‌సీపీ నేతల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి మాజీ ఎంపీ మోదుగుల వేణుగోపాలరెడ్డి, గుంటూరు జిల్లా అధ్యక్షులు అంబటి రాంబాబు, నియోజక వర్గాల ఇంఛార్జిలు, ముఖ్యనాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు. అనంతరం, వైవీ సుబ్బారెడ్డి మాట్లాడుతూ..'ప్రజలను మరోమారు మభ్యపెట్టేందుకు చంద్రబాబు తొలి అడుగు కార్యక్రమం చేస్తున్నారు. చంద్రబాబు మోసాలను ప్రజల్లో ఎండగట్టాల్సిన బాధ్యత మనపై ఉంది. అందుకే బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమాన్ని వైఎస్సార్‌సీపీ చేపడుతోంది.

వైఎస్ జగన్ చేసింది సుపరిపాలనో.. చంద్రబాబు చేసేది సుపరిపాలనా అనేది ప్రజలకు తెలియజేయాలి. కరోనా సమయంలో ప్రజలకు ఇబ్బంది లేకుండా జగన్ చేసింది సుపరిపాలన. పెన్షన్లు పెంచామని చంద్రబాబు గొప్పలు చెబుతున్నాడు. ఎంతమంది పెన్షన్లు అందక ఇబ్బంది పడుతున్నారో మారుమూల గ్రామాలకు వెళితే తెలుస్తుంది. అదే వైఎస్ జగన్ సీఎంగా ఉండి ఉంటే ఈ ఏడాది కాలంలో ఏం చేయగలిగేవారో ప్రజలకు మనం తెలియజేయాలి. వైఎస్ జగన్ చెప్పినట్లు మన కార్యకర్తలకు సెల్ ఫోనే ఆయుధం. కార్యకర్తలను గుండెల్లో పెట్టుకుంటాం. జెండా మోసిన వారికి ప్రాధాన్యం ఉంటుంది.

మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ..'ఎన్నికల్లో చంద్రబాబు, టీడీపీ నేతలు ఇంటింటికీ తిరిగారు. బాండ్లు చూపించి మరీ ఎంతెంత వస్తాయో చెప్పారు. చంద్రబాబు రీకాల్ కార్యక్రమంలో బాబు ఇచ్చిన హామీలను ప్రజలకు వివరించడం మన బాధ్యత. నియోజకవర్గం, మండల స్థాయిలో చంద్రబాబు రీకాల్ కార్యక్రమాన్ని వైఎస్సార్‌సీపీ కార్యకర్తలంతా విజయవంతం చేయాలి. కూటమి ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైంది. ప్రజలు ఈ ప్రభుత్వంపై సంతృప్తిగా లేరు. ప్రభుత్వ వైఫల్యాన్ని మనం ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలి.

మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి మాట్లాడుతూ..'పోరాటాలు మనకు, మన పార్టీకి కొత్త కాదు. ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవడానికి పోరాటం చేసిన పార్టీ వైఎస్సార్‌సీపీ. వైఎస్ జగన్ నేతృత్వంలో మరోసారి మనం పోరాటాలకు సిద్ధమవ్వాలి. ఆచరణ కాని అబద్ధాల్లో చంద్రబాబు ఆరితేరిన వ్యక్తి. వైఎస్ జగన్‌ను చూసి చంద్రబాబు మారాడని ప్రజలు భ్రమపడి ఓటేశారు. వైఎస్సార్‌సీపీ పోరాటం వల్లే ఈ ప్రభుత్వం తల్లికి వందనం ఇచ్చింది. వైఎస్ జగన్ సత్తెనపల్లి కార్యక్రమానికి ఎవరూ కార్లు పెట్టవద్దని పోలీసులు హెచ్చరించారు. కానీ, వేల మంది అభిమానులు స్వచ్ఛందంగా వైఎస్ జగన్ వెంట తరలివచ్చారు. చంద్రబాబు అనుకూల మీడియానే వైఎస్ జగన్ బలం గురించి నిజం ఒప్పుకుంటోంది. వైఎస్సార్‌సీపీ కార్యకర్తలంతా సోషల్ మీడియాను విస్తృతంగా వినియోగించాలి.

మాజీ ఎంపీ మోదుగుల వేణుగోపాలరెడ్డి మాట్లాడుతూ.. వైఎస్ జగన్‌కు, వైఎస్సార్‌సీపీకి అనుసంధానం కార్యకర్తలే. సచివాలయాలను నమ్ముకుని మనం మునిగిపోయాం. రెండు అబద్ధాలు చెప్పి అయినా సరే మనం అధికారంలోకి వద్దామని వైఎస్ జగన్‌ను కోరాం. కానీ, అబద్ధాలు వద్దని వైఎస్ జగన్ చెప్పారు. ఇచ్చిన హామీలు నెరవేర్చే దమ్ము లేని వ్యక్తి చంద్రబాబు. ఈ ఐదేళ్లు పనిచేసిన మన కార్యకర్తలను మర్చిపోకుండా పేర్లు రాసుకుందాం. మళ్లీ ప్రభుత్వం వచ్చిన తర్వాత వారికి న్యాయం చేస్తాం. చంద్రబాబు ష్యూరిటీ మోసం గ్యారంటీని మనం జనంలోకి తీసుకెళ్లాలి. జంప్ జిలానీలంతా టీడీపీలోకి పోయారు. మన దగ్గర దమ్ బిర్యానీ వంటి నాయకులు, కార్యకర్తలు మిగిలారు' అని చెప్పుకొచ్చారు.

# ఫ్రీ బస్సు కోసం పక్కా ప్లాన్



**విజయవాడ :** ఎన్నికల్లో హామీ ఇచ్చిన సూపర్ సిక్స్ పథకంలోని మరో పథకం అమలుకు కూటమి ప్రభుత్వం తుది కసరత్తు చేస్తోంది. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని ఈ ఏడాది ఆగస్ట్ 15 నుంచి కల్పించనున్నారు. పథకం అమలుతో పెరిగే ఆక్యుపెన్సీకి తగ్గట్టు బస్సులు సంఖ్య పెంచేలా చర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబు సూచించారు. ఇందుకు కొత్త బస్సులు కొనడం గానీ, అవసరమైతే అద్దెకు తీసుకోవడం గానీ చేయాలన్నారు. ఇకపై ఆర్టీసీలో ప్రవేశపెట్టేవన్నీ ఈవీ ఏసీ బస్సులే ఉండాలని? ఇప్పుడున్న బస్సులను కూడా ఈవీలుగా మార్చేందుకు ఉన్న అవకాశాలపై అధ్యయనం చేయాలని చెప్పారు. అలాగే, ప్రతీ బస్సుకు జీపీఎస్ తప్పనిసరిగా అమర్చాలని ముఖ్యమంత్రి అధికారులకు నిర్దేశించారు. ఆర్థిక కష్టాలను అధిగమించాలంటే ఆర్టీసీ ఆదాయ మార్గాలను పెంచుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. ఖర్చు ఎలా తగ్గించుకోవాలి... ఇతర మార్గాల ద్వారా ఆదాయాలను ఎలా పొందాలి అనే దానిపై దృష్టి పెట్టాలన్నారు. ముఖ్యంగా సమర్థత పెంచుకోవాలని చెప్పారు. బస్ కాంప్లెక్స్‌లో టాయిలెట్లు పరిశుభ్రంగా ఉంచడం దగ్గర నుంచి బస్సు ప్రయాణం వరకు ప్రయాణికుల్లో సంతృప్తి పెరిగేలా నిర్వహణ ఉండాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.'బ్యాటరీ స్వాపింగ్ విధానంతో ఆర్టీసీ బస్సుల నిర్వహణ వ్యయం తగ్గే అంశాన్ని పరిశీలించాలి. డీజిల్, ఈవీ, సీఎన్జీ, బ్యాటరీ స్వైపింగ్... ఇలా ఏ బస్సు కొనుగోలు, నిర్వహణకు ఎంత వ్యయం అవుతుందనే ప్రతిపాదనలు రూపొందించండి. బ్యాటరీ, బ్యాటరీ లేకుండా, సర్వీస్ స్టేషన్లను ప్రైవేట్ సంస్థలు నిర్వహించడం, బస్సులను ఆపరేట్ చేయడం... ఇలా ఏ విధానంతో వ్యయం తగ్గుతుందనేది పరిశీలించండి" అని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు.కొత్త పథకం అమలుకు అదనంగా మరో 2,536 బస్సులు అవసరమని అధికారులు లెక్కలు తేల్చారు. దీనికి రూ.996 కోట్లు వ్యయం కానుందని భావిస్తున్నారు. అలాగే బస్ స్టేషన్లో తాగునీటి సౌకర్యం, టాయిలెట్ల నిర్వహణ, బస్సుల సమాచార బోర్డులు, ఇతర సౌకర్యాలను మెరుగుపరచాల్సి ఉందిని సీఎంకు అధికారులు వివరించారు.రాష్ట్రంలో మొత్తం జనాభా 5.25 కోట్లు ఉంటే అందులో మహిళలు 2.62 కోట్లు ఉన్నారు. వీరిలో పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగు, సిటీ బస్సుల్లో మహిళల ప్రయాణాల సంఖ్య ప్రస్తుతం ఏడాదికి 43.06 కోట్లుగా ఉంది.ఉచిత బస్సు ప్రయాణ పథకం అమలు చేసిన తర్వాత ఇది 75.51 కోట్లకు పెరగొచ్చని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ప్రతి మహిళ సగటున వారానికి ఒకసారి అయినా ప్రయాణిస్తుంటారని తెలిపారు.ఎక్స్‌ప్రెస్, మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో ప్రస్తుతం మహిళల ప్రయాణాల సంఖ్య 6.85 కోట్లుగా ఉంది. పథకం అమలు తర్వాత ఈ సంఖ్య 13.39 కోట్లకు పెరగొచ్చు.

మొత్తమ్మీద ఉచిత బస్సు పథకంతో మహిళలు ఏడాదిలో 88.90 కోట్ల సార్లు ప్రయాణించే వీలుంది.ప్రస్తుతం ఢిల్లీ, పంజాబ్, తమిళనాడు, కర్నాటక, తెలంగాణలో మహిళలకు ఉచిత బస్సు రవాణా సౌకర్యం కల్పిస్తున్నాయి. అయితే ఒక్కో రాష్ట్రంలో ఒక్కో విధానాన్ని అనుసరిస్తున్నారు. మన రాష్ట్రంలో ప్రవేశ పెట్టే విధానం అత్యుత్తమంగా, సంతృప్తి కలిగేలా... ఉండాలని అధికారులకు ముఖ్యమంత్రి సూచించారు.మొత్తం బస్సుల్లో 57 శాతం పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగు, సిటీ బస్సులు ఉన్నాయి. గత ఏడాదిలో ఇవి 67.76 కోట్ల కిలో మీటర్ల దూరం ప్రయాణించాయి. అలాగే ఎక్స్‌ప్రెస్, మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సులు మరో 17 శాతం ఉన్నాయి. రాష్ట్రంలో పెద్ద నగరాలు లేకున్నా ముఖ్యమంత్రి చంద్రబాబు లేఖ రాయడంతో కేంద్రం రాష్ట్రానికి బస్సులు కేటాయించింది. రాష్ట్రంలో 11 మున్సిపల్ కార్పొరేషన్లకు 750 ఈవీ బస్సులను కేంద్ర ప్రభుత్వం అర్బన్ ట్రాన్స్‌పోర్టు కింద అందిస్తోంది.

# చంద్రబాబు కొత్త ఒరవడి

**రాజమండ్రి :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు. నాలుగోసారి సీఎంగా బాధ్యతలు చేపట్టిన ఆయన.. పాలనలో తనదైన ముద్ర వేసుకున్నారు. విజనరీ నాయకుడుగా, టెక్నాలజీ సీఎంగా గుర్తింపు తెచ్చుకున్నారు. ఇప్పుడు ప్రజలతో మమేకమవుతూ జనాదరణ పొందుతున్నారు. ఏడాది పాలనలో ప్రతీనెల ఒక జిల్లా లేదా ప్రాంతంలో పర్యటించి పింఛన్ల పంపిణీ కార్యక్రమం ద్వారా ప్రజలతో మమేకమవుతున్నారు.ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గతంలో పరిపాలనపై ఎక్కువ దృష్టి పెట్టి, ప్రజా సంబంధాలను కొంతవరకు నిర్లక్ష్యం చేస్తారనే విమర్శలను ఎదుర్కొన్నారు. అయితే, 2024 జూన్‌లో ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత, ఈ విమర్శలను పటాపంచలు చేస్తూ, ప్రజలతో నేరుగా సంబంధం బలోపేతం చేసుకుంటున్నారు. ప్రతినెలా 1వ తేదీన పింఛన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటూ, గత 12 నెలలుగా అత్యంత చురుకైన ప్రజా సంబంధాల ను నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమం ద్వారా ఆయన గ్రామీణ స్థాయిలో ప్రజల సమస్యలను స్వయంగా అర్థం చేసుకుంటూ, పాలనను మరింత పారదర్శ కంగా, సమర్థవంతంగా మార్చే ప్రయత్నం చేస్తున్నారు.2024 జూలై 1 నుంచి ప్రారంభమైన పింఛన్ పంపిణీ కార్యక్రమంలో చంద్రబాబు స్వయంగా భాగస్వామ్యం కావడం ఒక విశేషం. ఈ కార్యక్రమం కేవలం పింఛన్‌ల పంపిణీకే పరిమితం కాకుండా, ప్రజలతో రోజంతా గడిపే అవకాశంగా మారింది. తాజాగా కోవూరు మల్కాపల్లి గ్రామంలో ఈ రోజు (జూలై 1, 2025) జరిగిన 12వ వరుస కార్యక్రమంలో, చంద్రబాబు పింఛన్ పంపిణీని పూర్తి చేసి, స్థానికులతో సంభాషించి వారి అభిప్రాయాలను, సమస్యలను తెలుసుకున్నారు. ఈ విధానం ద్వారా, ఆయన పాలనా వ్యవస్థలోని లోటుపాట్లను గుర్తించి, వాటిని సరిచేసే దిశగా చర్యలు తీసుకుంటున్నారు.వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి వంటి విపక్ష నాయకులు చంద్రబాబు వయస్సును సమస్యగా పేర్కొంటూ విమర్శలు చేసినప్పటికీ, చంద్రబాబు తన చురుకైన పనితీరుతో వాటిని తిప్పికొడుతున్నారు. 70 ఏళ్ల వయసులోనూ, ఆయన ప్రజల మధ్యకు వెళ్లి, వారితో నేరుగా మాట్లాడటం, సమస్యలను వినడం వంటి చర్యల ద్వారా తన శక్తిసామర్థ్యాలను నిరూపించుకుంటున్నారు. గతంలో జగన్ ప్రభుత్వంలో ఇటువంటి చురుకైన ప్రజా సంబంధాలు కనిపించలేదని, చంద్రబాబు ఈ విషయంలో ఒక ఆదర్శంగా నిలుస్తున్నారని చెప్పవచ్చు.ఈ నూతన విధానం కేవలం పింఛన్ పంపిణీకే పరిమితం కాకుండా, ప్రజల నుంచి నేరుగా అభిప్రాయాలను సేకరించే వేదికగా మారింది. ప్రతి నెలా గ్రామస్థాయిలో జరిగే ఈ కార్యక్రమాలు, పాలనా వ్యవస్థలో పారదర్శకతను, జవాబుదారీతనాన్ని పెంచుతున్నాయి. ఈ చర్యలు ప్రజలకు ప్రభుత్వంపై నమ్మకాన్ని కలిగిస్తూ, చంద్రబాబు నాయకత్వంలో ఒక కొత్త ఒరవడిని సృష్టిస్తున్నాయి

## జగన్ రాష్ట్రాన్ని సర్వనాశనం చేశాడు

-మొదటిపేజీ తరువాయి

దత్తత తీసుకోనున్న హిందాల్కో ట్రస్ట్, ఎలక్ట్రీషియన్, ఫిట్టర్, మాన్యుఫాక్చరింగ్ రంగాల్లో నైపుణ్యాభివద్ధి కల్పన కల్పిస్తామన్నారు. రూ.200 కోట్ల వ్యయంతో ఇ%-%ఆటోలు, ఇ%-%బైక్స్, ఇ%-%స్వీపింగ్ ఎలక్ట్రిక్ మెషిన్ల తయారీ కంపెనీ స్థాపనకు ఒప్పందం. కుప్పం నియోజకవర్గంలో ఇంటింటి చెత్త సేకరణకు 130 ఇ%-% ఆటోలను అందించనున్న ఇ%-% రాయస్ సంస్థ.

రూ.525 కోట్లతో సమీకత పాల ఉత్పత్తులు పోషకాహార కాంప్లెక్స్ ఏర్పాటుకు ఏస్ ఇంటర్నేషనల్ సంస్థతో ఒప్పందం. 7 వేల మందికి ప్రత్యక్ష , పరోక్షంగా ఉపాధి కల్పన, స్థానిక పాడిరైతులకు సహకారం అందించనున్న ఏస్ ఇంటర్నేషనల్ రోజుకు 7.5 లక్షల లీటర్ల పాలను ప్రాసెస్ చేసేలా ప్లాంట్ నిర్మాణం. రూ.372.8 కోట్ల పెట్టుబడితో ఎస్వీఎఫ్ సోయా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీతో ఒప్పందం. 2 లక్షల మంది రైతులకు లబ్ది కలిగేలా ప్లాంట్ ఏర్పాటు చేయనున్న ఎస్వీఎఫ్ సోయా లిమిటెడ్. 3 వేల మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి ఉద్యోగ అవకాశాలు. ఈ మూడు సంస్థలూ 2026 డిసెంబరు నాటికి ఉత్పత్తి ప్రారంభించేలా ప్రణాళికలు జగన్ హయాంలో జరిగిన విధ్వంసాన్ని తలచుకుంటేనే భయం వేస్తోంది. రూ.10 లక్షల కోట్ల అప్పులు, అసలూ, వడ్డీలు కలిపి కట్టాలి. బిల్ గేట్స్ ఫౌండేషన్ %-% టాటాతో కలిసి డిజిటల్ హెల్త్ రికార్డులు తయారు చేస్తున్నాం అని చంద్రబాబు నాయుడు వెల్లడించారు.

## కొత్త చెరువు కు 10న సీఎం చంద్రబాబు రాక

-మొదటిపేజీ తరువాయి

కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో... రాష్ట్ర ముఖ్యమంత్రి త్వరలో జిల్లా పర్యటనకు రానున్న సందర్భంగా ముందస్తు ఏర్పాట్లపై జేసీ అభిషేక్ కుమార్, డిఆర్వో విజయసారధి..లతో కలిసి జిల్లా అధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ... తల్లికి వందనం కార్యక్రమంలో పాల్గొనేందుకు ఈ నెల 10న కొత్తచెరువు లో ముఖ్యమంత్రి పర్యటించే అవకాశం ఉంది. ఈ పర్యటనకు సంబంధించి ప్రతి శాఖకు ప్రత్యేక బాధ్యతలు అప్పగించామని, ఎటువంటి లోటుపాట్లు లేకుండా ప్రణాళికాబద్ధంగా ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి పర్యటించే ప్రాంతాల్లో ప్రోటోకాల్‌కు అనుగుణంగా ఏర్పాట్లు చేయాలని, భద్రతా చర్యల విషయంలో పోలీస్ విభాగం పటిష్ట ఏర్పాట్లు చేయాలని సూచించారు.

కాన్వాయ్ నందు స్పెషలిస్ట్ వైద్యులతో పాటు అత్యవసర మందులను అంబులెన్స్ లో సిద్ధంగా ఉంచుకోవాలని వైద్య ఆరోగ్య శాఖాధికారులను ఆదేశించారు. బ్యారికేడింగ్ తదితర ఏర్పాట్లను ఆర్ అండ్ బి అధికారులు పటిష్టంగా చేపట్టాలన్నారు. నిరంతర విద్యుత్తు సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఎస్పీడిసిఎల్ అధికారులను ఆదేశించారు. ఈ మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనకు ప్రణాళిక బద్దంగా ఏర్పాట్లను పూర్తిచేసి విజయవంతం చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

ఈ సమావేశంలో పుట్టపర్తి, ధర్మవరం, కదిరి ఆర్డీవోలు సువర్ణ, మహేష్, వై వి ఎస్ శర్మ, డీపీవో సమత, డిఆర్డీఏ పీడి నర్సయ్య, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సుబ్బారావు, జిల్లా రవాణా శాఖ అధికారి జే. శ్రీనివాసులు, డిఎంహెచ్ఓ ఫైరోజ్ బేగం, అన్ని శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అండగా ఉంటాం..

-మొదటిపేజీ తరువాయి

తెలిపారు. వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి, ప్రత్తిపాడు నియోజకవర్గ సమన్వయకర్త బలసాని కిరణ్‌కుమార్ సింగయ్య కుటుంబాన్ని వెంట పెట్టుకుని వచ్చారు. అదే సమయంలో.. ఈ పర్యటనలో సత్తెనపల్లికి చెందిన పాపసాని వెంకట జయవర్ధన్‌రెడ్డి గుండెపోటుకు గురై మృతి చెందిన సంగతి తెలిసిందే. ఈ కుటుంబానికి కూడా వైఎస్సార్‌సీపీ అండగా నిలిచింది. తక్షణమే పార్టీ తరపున రూ.10 లక్షల సాయం అందజేశారు. ఇవాళ జయవర్ధన్ తల్లిదండ్రులు సావిత్రి, భాస్కర్ రెడ్డి, సోదరుడు మణికంఠ రెడ్డి, ఇతర కుటుంబ సభ్యులు జగన్‌ను కలిశారు. జయవర్ధన్ కుటుంబాన్ని వైఎస్సార్‌సీపీ అన్నివిధాల ఆదుకుంటుందని ఈ సందర్భంగా వైఎస్ జగన్ భరోసా ఇచ్చారు. ఈ కుటుంబం వెంట వైఎస్సార్‌సీపీ సత్తెనపల్లి నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవ్ రెడ్డి వచ్చారు.

## ఇదంతా రాజకీయ డ్రామా

**అనంతపురం:** ఉనికి కోసమే బనకచర్ల అంశాన్ని భారాస తెరపైకి తీసుకొచ్చిందని ఏపీ మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. రాయలసీమకు గోదావరి నీళ్లు రావాలని గతంలో కేసీఆర్ అనలేదా అని ప్రశ్నించారు. అనంతపురంలో మీడియాతో పయ్యావుల మాట్లాడారు. "భారాసలో నెలకొన్న అంతర్గత వివాదంలో ఆ పార్టీ నేత హరీశ్‌రావు తన ఉనికిని కాపాడుకునేందుకు బనకచర్ల అంశాన్ని తెరపైకి తెచ్చారు. మిగతావాళ్లు ఆయన ట్రాప్‌లో పడి మాట్లాడుతున్నారు. భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఈ అంశంపై ఎక్కడా మాట్లాడటం లేదు. ఇదంతా రాజకీయ డ్రామా. బనకచర్ల ప్రాజెక్టుతో తెలంగాణకి ఏ విధమైన నష్టమూ జరగదు. కిందికి పోయే నీటిని వాడుకుంటే పైరాష్ట్రాలకు ఎలాంటి ఇబ్బంది ఉండదు" అని పయ్యావుల కేశవ్ అన్నారు.

## సాంకేతిక పరిజ్ఞానంతో నేరాల నియంత్రణకు చర్యలు

తుని పట్టణం: నేరాల నియంత్రణకు సాంకేతిక పరిజ్ఞానంతో గట్టి చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర హెూంమంత్రి వంగలపూడి అనిత అన్నారు. కాకినాడ జిల్లా తునిలో జైళ్ల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పెట్రోల్ బంక్, ఆధునికీకరించిన ఉప కారాగారాన్ని ఎమ్మెల్యే యనమల దివ్యతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా హెూం మంత్రి మాట్లాడుతూ అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. జైళ్లలో గత ఐదేళ్లుగా కనీసం సీసీ కెమెరాలు కూడా పని చేయని పరిస్థితి ఉందని పేర్కొన్నారు. గ్రామస్థాయి నుంచి దాదాపు లక్ష సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పనిచేస్తున్నట్టు చెప్పారు. విజయవాడ కమిషనరేట్ పరిధిలో 7500 సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులకు, రాజకీయాలకు సంబందం లేదన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు ప్రభుత్వానికి అనుగుణంగా పని చేయాలని, రాజకీయ నాయకులకు అనుగుణంగా పని చేస్తే ఇబ్బందులు వస్తాయని సూచించారు.

## జగన్ పాదయాత్ర 2.0

**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలు జరిగి ఏడాది పూర్తయింది. టీడీపీ-జనసేన-బీజేపీ ఘన విజయం సాధించి ప్రభుత్వం ఏర్పాటు చేసింది. చంద్రబాబునాయుడు సీఎం అయ్యారు. జనసే అధినేత పవన్ కళ్యాణ్ డిప్యూటీ సీఎం అయ్యారు. 2019 నుంచి 2024 వరకు అధికారంలో ఉన్న వైసీపీ ఈ ఎన్నికల్లో కేవలం 11 సీట్లకు పరిమితమైంది. ప్రతిపక్ష హోదా కూడా దక్కలేదు. ఈ క్రమంలో కూటమి సర్కార్ ఏడాది పాలన తర్వాత వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి సంచలన నిర్ణయం తీసుకున్నారు. మరోసారి జనంలోకి వెళ్లేందుకు సిద్ధమవుతున్నారు. యువనేతల సమావేశంలో తన నిర్ణయం ప్రకటించారు.జగన్ 2017-19 మధ్య చేసిన 'ప్రజా సంకల్పయాత్ర' ఆయనకు రాజకీయంగా గణనీయమైన విజయాన్ని అందించింది. ప్రజల మధ్య ఉండడం, వారి సమస్యలను ఆలకించడం ద్వారా ఆయన వైసీపీని అధికారంలోకి తీసుకొచ్చారు. రాబోయే ఎన్నికల ముందు కూడా అదే ఆయుధం ఎక్కుపెట్టాలని జగన్ భావిస్తున్నారు. ఇది జగన్ 'మాస్ కనెక్ట్' వ్యూహాన్ని సూచిస్తుంది. ఈ పాదయాత్ర ద్వారా, ప్రజలతో భావోద్వేగ సంబంధాన్ని బలోపేతం చేయడంతోపాటు, ప్రతిపక్ష హయాంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను హైలైట్ చేయాలని జగన్ లక్ష్యంగా పెట్టుకున్నారు.జగన్ తన ప్రకటనలో సోషల్ మీడియా శక్తిని గుర్తించారు, దాన్ని 'ఫోన్ ఆయుధం'గా పేర్కొన్నారు. ఈ రోజుల్లో సోషల్ మీడియా రాజకీయ ప్రచారంలో కీలక పాత్ర పోషిస్తోంది. వైసీపీ సోషల్ మీడియా విభాగాన్ని బలోపేతం చేయాలని, అన్యాయాలను తక్షణం సోషల్ మీడియాలో పోస్ట్ చేయాలని జగన్ సూచించడం, ఆధునిక రాజకీయ వ్యూహంలో డిజిటల్ వేదికల ప్రాముఖ్యతను తెలియజేస్తుంది. ఈ వ్యూహం ద్వారా యువ ఓటర్లను, సోషల్ మీడియా యాక్టివిస్టులను ఆకర్షించి, పార్టీ సందేశాన్ని వేగంగా, విస్తృతంగా ప్రజలకు చేరవేయాలని జగన్

అంకుశం
సాయంకాలం దినపత్రిక
బుధవారం 2 జూలై 2025

# చంద్రన్న పాలనపై ప్రతి ఇంటా ఆనందం




**సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే పరిటాల సునీత**

**ఆత్మకూరు మండలం ముట్టాలలో కార్యక్రమాన్ని ప్రారంభించిన సునీత**

**ఇంటింటికీ వెళ్తూ సమస్యలు తెలుసుకుంటూ సాగిన తొలి రోజు కార్యక్రమం**

**డోర్ టూ డోర్ వెళ్లాలంటూ పార్టీ నాయకులకు ఎమ్మెల్యే సునీత ఆదేశం**



**అంకుశం న్యూస్ అనంతపురం జులై 2** రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా సీఎం చంద్రబాబు నాయుడు పాలనపై జరుగుతున్న అభివృద్ధిపై జనం ఆనందంగా ఉన్నారనిఏడాది పాలనపై ప్రతి ఇంటా హర్షం వ్యక్తమవుతోందని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. ఆత్మకూరు మండలం ముట్టాల గ్రామంలో సుపరిపాలన తొలి అడుగు-ఇంటింటికీ తెలుగుదేశం పార్టీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే సునీతకు గ్రామంలోకి ఘనస్వాగతం పలుకుతూ అహ్వానించారు. ప్రతి ఇంటి వద్దకు వెళ్లి.. ఏడాది కాలంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి వివరించారు. పింఛన్ల పెంపు, ఉచిత గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనం, ఉద్యోగాల కల్పన, రాష్ట్రానికి వస్తున్న పెట్టుబడులు వంటి వాటి గురించి వివరించారు. ప్రస్తుత పాలనపై ఎంత మేరకు సంతృప్తిగా ఉన్నారన్నది అడిగి తెలుసుకున్నారు. అన్ని అంశాలను మై టీడీపీ యాప్ లో అప్ లోడ్ చేశారు. ఎమ్మెల్యే సునీతకు వెళ్లిన ప్రతి ఇంటి వద్ద మంచి స్పందన కనిపించింది. అనంతరం గ్రామంలోని సచివాలయంలో రైతులకు కంది విత్తనాలు పంపిణీ చేశారు. అక్కడే మొక్కలు నాటారు. ఎల్ఆర్.జి.-105, ఎల్.ఆర్.జి-52 రకం కందులు అందుబాటులో ఉన్నాయని రైతులు దీనిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. గతంలో పంట నష్టం వచ్చిందని.. ఎవరూ పొలాల్ని బీళ్లుగా పెట్టుకోవద్దన్నారు. కచ్చితంగా ఏదో ఒక పంట సాగు చేయాలని.. కంది వేస్తే గిట్టుబాటు ధర ఉండే అవకాశం ఉందన్నారు. అలాగే గ్రామంలో గ్రీన్ కో రాయల విండ్ పవర్ ప్రైవేట్ లిమిటెడ్ వారి సహకారంతో ఏర్పాటు చేసిన రక్షిత తాగునీటి ప్లాంట్ ను ప్రారంభించారు. మంచి నీటిని ఎవరూ వృథా చేయకుండా చూసుకోవాలన్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ ఏడాది కాలంలో రాప్తాడు నియోజకవర్గంలో అభివృద్ధి అంటే ఏంటో చూపించామన్నారు. గత ఐదేళ్లుగా పెండింగ్ లో ఉన్న పనులన్నీ పూర్తి చేస్తున్నామన్నారు. దాదాపు అన్ని గ్రామాలకు రోడ్డు సమస్య లేకుండా చూస్తున్నామన్నారు. ఇటు ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికీ అందుతున్నాయన్నారు. అయితే కొన్ని చోట్ల గత ప్రభుత్వం నిర్వాకం వలన పథకాలు అందడం లేదని.. ప్రజల నుంచి వచ్చిన వినతులను పరిశీలించి.. అర్హులైన అందరికీ సంక్షేమ పథకాలు అందేలా చూస్తామని ఎమ్మెల్యే సునీత తెలిపారు...

క్లస్టర్, యూనిట్, %ఖూూ%, బూత్ ఇన్ ఛార్జిలు డోర్ టూ డోర్ వెళ్లాలి

ఆత్మకూరూ మండల కేంద్రంలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమానికి సంబంధించి పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించారు. మనం ఏడాది కాలంలో చేసిన ప్రతి పని గురించి ప్రజలకు తెలియజేయాలన్నారు. అలాగే రాష్ట్రం ఆర్థికంగా కష్టాల్లో ఉన్నా ఇచ్చిన మాట ప్రకారం సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు. ఇలాంటి సమయంలో మనం చేసిన వాటి గురించి.. అందించిన పథకాల గురించి ఇంటింటికీ వెళ్లి చెప్పాలన్నారు. రానున్న నాలుగేళ్లలో ఏం చేయబోతున్నామన్నది కూడా వివరించాలన్నారు. డోర్ టూ డోర్ వెళ్లి ప్రతి ఇంటి వద్ద కాస్త సమయం కేటాయించి.. వారి స్పందనను మై టీడీపీ యాప్ లో అప్ లోడ్ చేయాలన్నారు. బూత్ ఇన్ ఛార్జిలతో పాటు యూనిట్, క్లస్టర్ ఇన్ ఛార్జ్ లు, మండల పార్టీ అధ్యక్షులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, కేఎస్ఎస్ సభ్యులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొనాలని ఎమ్మెల్యే సునీత ఆదేశించారు...

# సూపర్ సిక్స్ పథకాలు జెట్ స్పీడ్‌లో అమలు చేస్తోంది





**ఎంపీ కేశినేని శివనాథ్**

**సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన**

**ఎంపీ కేశినేని శివనాథ్ కి ఘనస్వాగతం పలికిన టిడిపి శ్రేణులు, ప్రజలు**

**అంకుశం ప్రతినిధివిజయవాడ : జూలై 2** గత ప్రభుత్వ హయంలో రాష్ట్ర ప్రజలు సంక్షేమానికి, అభివృద్ధికి దూరంగా వున్నారు. అందుకే ఎన్డీయే కూటమి అధికారంలో రాగానే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంక్షేమం, అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి పెట్టారు. రాష్ట్రంలో లోటు బడ్జెట్ లో వున్న సంక్షేమం, అభివృద్ధి ప్రజలకు చేరువ చేయాలనే లక్ష్యంతో అధికారంలో రాగానే చెప్పిన విధంగా పెన్షన్ వెయ్యి రూపాయలు పెంచి...ప్రతి నెల ఒకటో తారీఖు నాలుగు వేల రూపాయలు ఎన్డీయే కూటమి అందించటంతో పాటు సూపర్ సిక్స్ పథకాలు జెట్ స్పీడ్ లో అమలు చేస్తోందని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) అన్నారు. విజయవాడ పశ్చిమ నియోజకవర్గం 50వ, 55వ డివిజన్ లో ఎంపీ కేశినేని శివనాథ్ సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న, టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి నాగుల్ మీరా,ఎమ్మెల్సీ బీద రవిచంద్ర యాదవ్, మాజీ ఎమ్మెల్సీ మంతెన వెంకట సత్యనారాయణ రాజు లతో కలిసి ఇంటింటికి వెళ్లి ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఏడాదిగా చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరించారు. వారి అందుతున్న సంక్షేమ పథకాలపై ప్రజల అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు. ప్రతి కుటుంబం ఎంపీ కేశినేని శివనాథ్ కి కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలపై వారి ఆనందం వ్యక్తం చేశారు. తల్లికి వందనం ఒకటి రెండు కుటంబాలు పడలేదనే విషయం ఎంపీ కేశినేని శివనాథ్ దృష్టికి రాగా, వారికి వచ్చే విధంగా ప్రయత్నం చేస్తామని తెలియజేశారు. అదే విధంగా పలు ప్రజల సమస్యలు ఆయన దృష్టికి తీసుకురాగా ఎంపీ కేశినేని శివనాథ్ సంబంధిత అధికారులతో మాట్లాడి ఆ సమస్యలను సత్వరమే పరిష్కారము చేస్తామని తెలిపారు. అదే విధంగా ఎంపీ కేశినేని శివనాథ్ 50వ డివిజన్ లో శానిటేషన్ కార్యాలయాన్ని సందర్శించి వర్షా కాలం రానున్న నేపథ్యంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకుంటున్నారో అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ రాష్ట్రం లోటు బడ్జెట్ లో వున్నసంక్షేమం, అభివృద్ధి విషయంలో ఎక్కడ రాజీ పడకుండా రాష్ట్రాన్నిముందుకు తీసుకువెళుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషిని, అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో వివరించటం జరిగిందన్నారు. ప్రతి పక్షంలో వున్నప్పుడు ప్రజా సమస్యలపై పోరాడామని...అధికారం లో వచ్చిన తర్వాత ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిత్యం ప్రజల్లోనే వుంటున్నామన్నారు. ప్రజలకు సంక్షేమ, అభివృద్ధి ఫలాలు అందే విషయంలో ఎలాంటి లోపం లేకుండా చేయాలనే ఉద్దేశ్యంతో సీఎం చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి అయిన సందర్భంగా సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. ఇంటింటికి తిరిగి కూటమి ప్రభుత్వం పనితీరు, అందిస్తున్న సంక్షేమ పథకాలపై వారి అభిప్రాయాల తెలుసుకోవటంతో పాటు ప్రజల సమస్యలు, ఇబ్బందులు తెలుసుకుంటూ....ఆ సమస్యలను అధికారుల సహకారంతో అక్కడిక్కడే పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో 55వ డివిజన్ అధ్యక్షుడు ఎమ్.డి. దేవరాజులతో పాటు క్లస్టర్, బూత్ ఇన్చార్లు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చంద్రబాబు అంటే అభివృద్ధి

**సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్**

**ఇంటింటికి వెళ్లి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించిన ఎమ్మెల్యే**



**అంకుశం న్యూస్ అనంతపురం జూలై 2** చంద్రబాబు పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి జరుగుతుందని ఏడాది పాలన పట్ల జనంలో ఆనందం కనబడుతుందని అనంతపురం శాసనసభ్యులు దగ్గుబాటి ప్రసాద్ అన్నారు ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చి రాష్ట్రంలో జగన్ రెడ్డి వినాశనం సృష్టించారని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ విమర్శలు చేశారు. సుపరిపాలనలో తొలి అడుగు - ఇంటింటికి కార్యక్రమాన్ని అనంతపురం నగరంలో ప్రారంభించారు. 39 వ డివిజన్ లక్ష్మీ నగర్ లో ఉదయం ఈ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. సాయంత్రం 35వ డివిజన్ లో సుపరిపాలనతో లేడు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి ఏడాది కాలంలో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. అలాగే ప్రభుత్వ పనితీరుపై ప్రజాస్పందనను తెలుసుకున్నారు. స్థానికంగా ఉన్న సమస్యలను కూడా అడిగి తెలుసుకుని పరిష్కారానికి అక్కడికక్కడే అధికారులకు ఆదేశాలిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర నాయకులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ ప్రజలకు మాయమాటలు చెప్పపి అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డి ఐదేళ్లపాటు రాష్ట్రాన్ని సర్వ నాశనం చేస్తే ప్రస్తుతం ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రాన్ని మళ్ళీ గాడిలో పెట్టారన్నారు. జగన్ అంటే వినాశనం చంద్రబాబు అంటే అభివృద్ధి అని ఎమ్మెల్యే అన్నారు. తొలి సంతకంతోనే మెగా డీఎస్సీ ద్వారా 16 వేలకు పైగా ఉద్యోగాలు కల్పించారని జగన్ రెడ్డి రాజకీయ కక్షతో మూసివేసిన అన్న క్యాంటీన్లను మళ్ళీ తెరిపించారన్నారు. ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు, ల్యాండ్ యాక్ట్ రద్దు వంటివి చేశారన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే మూడు వేల రూపాయలు ఉన్న పింఛన్ ని 4 వేల రూపాయలు చేశారన్నారు. అదే జగన్ రెడ్డికి వెయ్యి రూపాయలు పింఛన్ పెంచడానికి ఐదేళ్లపాటు సమయం పట్టిందన్నారు. ఈ ఏడాది కాలంలోనే తొమ్మిది లక్షల కోట్లకు పైగా పెట్టుబడులు తీసుకొచ్చారని 8.5 లక్షల ఉద్యోగాలు కల్పించారన్నారు. రానున్న నాలుగేళ్లలో మొత్తం 25 లక్షలు ఉద్యోగాలు కల్పనే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తోందన్నారు. అనంతపురం జిల్లాలో 5 లక్షల ఉద్యోగాలు కచ్చితంగా కల్పిస్తామని ఎమ్మెల్యే దగ్గుపాటి స్పష్టం చేశారు.

## పుట్టపర్తి నియోజవర్గంలో రూ.477 కోట్లతో అభివృద్ధి

**ఇంటింటికి వెళ్లి సమస్యలను అడిగి తెలుసుకున్న పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర**

**పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి.**




**అంకుశం న్యూస్(పుట్టపర్తి జులై 2** పుట్టపర్తి నియోజకవర్గంలో 477 కోట్లతో పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టామని ఎమ్మెల్యే పల్లె సిందూర రెడ్డి పేర్కొన్నారు.

కూటమి ప్రభుత్వం ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా అమడ గూరు మండలం కసముద్రం పంచాయతీలో మంగళవారం ఎమ్మెల్యే పల్లె సింధురారెడ్డి ఇంటింటికి కార్యక్రమంలో మాట్లాడారు. సుపరి పాలన లో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి విచ్చేసిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డికి కసముద్రం గ్రామస్తులు డప్పులు వాయిద్యాలు వాయిస్తూ పూల వర్షం కురిపిస్తూ అపూర్వ స్వాగతం పలికారు . కసముద్రం పంచాయతీలోని కసముద్రం ,కంచన గారి పల్లి గ్రామాల్లో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి నేరుగా ప్రతి ఇంటింటికి వెళ్లి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కూటమి ప్రభుత్వంలో ఏడాదిలో అమలు చేసిన ,పేదలకు రూ.4వేలకు పెన్షన్ల పెంపు కార్యక్రమంతో శ్రీకారం చుట్టిన కూటమి ప్రభుత్వం లో మెగా డీఎస్సీ ద్వారా 16,347 టీచర్ పోస్టులు భర్తీ , ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు మహిళలకు ఉచితంగా ఇచ్చే కార్యక్రమం చేపట్టింది. ఇంట్లో చదివే ప్రతి విద్యార్థికి తల్లికి వందనం పథకం ద్వారా ప్రతి తల్లి ఖాతాలో రూ.15000 మంజూరు చేశామన్నారు. అతి త్వరలో రైతుల ఖాతాల్లో పంట పెట్టుబడి సాయం కింద తొలివిడతగా రూ.7000 మంజూరుకు చర్యలు ,ఆగస్టు 15 నుంచి ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తోందని వెల్లడించారు. ఏడాదిలో కూటమి ప్రభుత్వం చేసిన సంక్షేమ పథకాలు ,అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు కరపత్రం ద్వారా వెల్లడించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో గతంలో ఎన్నడూ లేని విధంగా సుమారు రూ.477 కోట్లతో పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టామని వెల్లడించారు. ఎన్నికలకు ముందు టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఏడాది లోపే సుమారు 80 శాతం హామీలను అమలు చేశామని ప్రజల వద్దకు వెళ్లి సగర్వంగా చెబుదామని అన్నారు .ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు ప్రభుత్వ అధికారులు కూటమి తదితరులు పాల్గొన్నారు.

## వర్షంలోనే ప్రజలను పలకరిస్తూ, వారి సమస్యలు వింటూ ముందుకు సాగిన ఎమ్మెల్యే అమిలినేని

**ప్రతి గ్రామంలోను ఇంటింటికి కుళాయి ఇచ్చి నీళ్ల అందిస్తాం**



**అంకుశం న్యూస్ కళ్యాణదుర్గం జూలై 2** అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం నియోజకవర్గం లో ప్రభుత్వ ఏడాది పాలనపై జనం పైప్రాయాలు తెలుసుకుంటూ మధ్య తిరుగుతూ తెలుగుదేశం పార్టీ శాసనసభ్యులు అలిమినేని సురేంద్రబాబు పర్యటించారుతెలుగుదేశం ప్రభుత్వం అధికారం చేపట్టి ఏడాది పూర్తిచేసుకున్న సందర్భంగా ప్రతి ఇంటికి వెళ్లి ఏడాది పాలనలో ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి, వచ్చే నాలుగేళ్లలో చేపట్టబోయే అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరిస్తూ వారి సమస్యలను తెలుసుకుని అక్కడే పరిష్కరించేలా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇంటింటికి ప్రభుత్వం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు , పార్టీ అబ్జర్వర్ నాగేశ్వర్ యాదవ్ , టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కరణం రామ్మోహన్ చౌదరి, మండల పార్టీ అధ్యక్షుడు టీఆర్ తిప్పేస్వామి, మార్కెట్ యార్డు చైర్మన్ గోళ్ళ లక్ష్మీదేవి రమేష్, మార్కెట్ యార్డు డైరెక్టర్లు కుబేర్ యాదవ్, హనుమంతరెడ్డి, ధనుంజయ నాయక్, రామరాజు, గురుప్రసాద్, నగేష్ యాదవ్, ప్రభాకర్ రెడ్డి, సర్పంచులు కుమార్, చెన్నకేశవ, ఎంపీటీసీ లింగప్ప, సింగిల్ విండో అధ్యక్షుడు రంగప్ప చౌదరి, గ్రామ కమిటీ అధ్యక్షుడు కే మహేష్, మాజీ కన్వీనర్ ఈరన్న, మాజీ సర్పంచులు కే గోవిందరెడ్డి, గురుప్రసాద్, ఫీల్డ్ అసిస్టెంట్ ఎమ్ సీవీరేష్, డీలర్లు తిప్పేస్వామి, కదిరిప్ప, టీడీపీ సీనియర్ నాయకులు, మండల పార్టీ నాయకులు, గ్రామ పార్టీ నాయకులు, వివిధ శాఖల అధికారులు పాల్గొనగా గ్రామస్థులు అడుగడుగునా ఘన స్వాగతం పలికారు.. అనంతరం గ్రామంలో నూతనంగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు గారి స్వంత నిధులతో ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంటును ప్రారంభించారు...

## కన్నులపండుగగా పుష్పయాగం



**అంకుశం న్యూస్ తిరుపతి జూలై 2** తిరుపతిలోనిశ్రీగోవిందరాజస్వామివారి ఆలయంలో బుధవారం పుష్పయాగ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఇందులో భాగంగా ఉదయం 9.30 - 11.30 గం.ల మధ్య శ్రీదేవి, భూదేవి సమేత శ్రీగోవిందరాజస్వామి వారి ఉత్సవమూర్తులకు స్నపన తిరుమంజనం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీళ్ళు, పసుపు, చందనంతో అభిషేకం చేశారు. అనంతరం మధ్యాహ్నం 1 నుండి సాయంత్రం 4 గంటల వరకు అర్చకుల వేదమంత్రోచ్ఛారణలు, మంగళవాయిద్యాల నడుమ పుష్పయాగం వైభవంగా జరిగింది. గత బ్రహ్మోత్సవాల్లో గానీ, నిత్యకైంకర్యాల్లో గానీ అర్చక పరిచారకులు, అధికార, అనధికారులు, భక్తుల వల్ల తెలిసీ తెలియక ఏవైనా లోపాలు జరిగి ఉంటే వాటికి ప్రాయశ్చిత్తంగా పుష్పయాగం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఇందులో తులసి, చామంతి, గన్నేరు, మొగలి, సంపంగి, రోజా, కలువలు వంటి 12 రకాల సాంప్రదాయ పుష్పాలు, తులసి, మరువం, దమనం, బిల్వం, పన్నీరాకు వంటి 6 రకాల పత్రాలు కలిపి మొత్తం 3 టన్నుల పుష్పాలతో శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ గోవిందరాజస్వామివారికి పుష్పయాగం నిర్వహించారు. ఈ పుష్పాలను ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల నుంచి దాతలు విరాళంగా అందించారు. సాయంత్రం 6 గంటలకు స్వామి, అమ్మవార్లు ఆలయ నాలుగు మాడ వీధుల్లో ఊరేగి భక్తులను కటాక్షించారు. ఈ కార్యక్రమంలో టిటిడి డెప్యూటీ ఈవో శ్రీమతి శాంతి, ఉద్యానవన విభాగం డెప్యూటీ డైరెక్టర్ శ్రీనివాసులు, ఏఇవో గోపినాథ్, ఆలయ అర్చకులు, ఇతర అధికారులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.